



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
సెప్టెంబరు 25, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## గ్రూప్-1 నియామకాలకు

# హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

**గతంలో సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేస్తూ డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ**

**అలాగే గ్రూప్ 1 నియామకాలు జరుపుకోవచ్చంటూ ఆదేశాలు జారీ**

**ఈ తీర్పుతో టిజిపిఎస్‌సికి భారీ ఊరట**


**సింగిల్ జడ్జి తీర్పులో సున్నితమైన పదాలు ఉపయోగించారని హైకోర్టు అభిప్రాయం**

గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మెరిట్ లిస్ట్ రద్దుపై హైకోర్టు స్టే విధిస్తూ చీఫ్ జస్టిస్ ధర్మాసనం బుధవారం కీలక తీర్పు ఇచ్చింది. గతంలో సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేస్తూ డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. తుది తీర్పునకు లోబడి ఉత్తర్వులు కొనసాగుతాయని ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే గ్రూప్ 1 నియామకాలు జరుపుకోవచ్చంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుతో టిజిపిఎస్‌సికి భారీ ఊరట లభించినట్లు అయింది. గ్రూప్ 1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని, ఈ పరీక్షలను రద్దు చేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం ఈ పరీక్షల జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయించాలని, లేకుంటే ఆ పరీక్షలను రద్దు చేసి తాజాగా నిర్వహించాలంటూ కీలక తీర్పుఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్ లో అప్పీల్ చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్ణయించింది. అందులో భాగంగా టిజిపిఎస్‌సి హైకోర్టును ఆశ్రయించింది. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్

(మిగతా 2వ పేజీలో)




# కూష్మాండ అమ్మవారు



నవరాత్రులో నాలుగో రోజు కూష్మాండ అమ్మవారిని ఆరాధిస్తారు.

గత జన్మలో సతీదేవిగా దక్షయజ్ఞంలో ప్రాణత్యాగం చేసిన ఆమె, తరువాత హిమవాన్ కుమార్తెగా పుట్టి పార్వతీ అమ్మవారిగా అవతరించారు. సృష్టి ఆరంభంలో తన శక్తితో అంధకారాన్ని తొలగించి సూర్య మండలాన్ని వెలిగించారు. ఈ విధంగా ఆమె కూష్మాండ రూపం సంతరించుకున్నారు, అందుకే ఆమెను ఆది సృష్టికర్తగా పూజిస్తారు.

కూష్మాండ అమ్మవారిని పూజించడం వల్ల భక్తునికి ఆరోగ్యం, ఆయురారోగ్యం, శక్తి, సృజనాత్మకత లభిస్తాయి. ఉదయం సుగంధ పుష్పాలు, గుమ్మడి (కూష్మాండం) నైవేద్యం సమర్పించడం శ్రేయస్కరం.

మంత్రం:
ఓం దేవీ కూష్మాండాయై నమః

సాధారణంగా 108 సార్లు జపిస్తారు.

ఆర్టిస్ట్, రైటర్:
బద్దుల కృష్ణ సాయి యాదవ్

## లద్దాఖ్‌లో హింసాగ్ని



## మన పవర్ తెలంగాణ సమాజానికి తెలుసు :కల్వకుంట్ల కవిత

## ఎన్ని కుట్రలు చేసిన బిజెపిని ఆపలేరు :రామచంద్రర్‌రావు

# గోదావరి ఉగ్రరూపం

**అంతర్రాష్ట్ర వంతెన మీదుగా ప్రవహిస్తున్న వరద నీరు**

**రెండు రాష్ట్రాల మధ్య నిలిచిన రాకపోకలు**



రెంజల్ (బోధన్): తెలంగాణ-మహారాష్ట్రల మధ్య రాకపోకలను రెండు రాష్ట్రాల అధికారులు నిలిపివేశారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద నిర్మించిన అంతర్రాష్ట్ర వంతెనపైనుంచి అడుగున్నర ఎత్తులో గోదావరి వరద నీరు ప్రవహించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ధర్మాబాద్ పోలీసులు, రెవెన్యూ అధికారులు వంతెనకు మహారాష్ట్ర భాగంలో చెక్‌పోస్టును ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేశారు. కందకుర్తి వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రెంజల్ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌లు అక్కడికి చేరుకున్నారు. వరద పెరగడంతో గ్రామ శివారులో బారికేడ్లను పెట్టి రాకపోకలను

(మిగతా 2వ పేజీలో)



# 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

**హైదరాబాద్ లో 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' జీసీసీ ప్రారంభం**

**అమెరికా వెలుపల, భారత్ లో మొట్టమొదటిది ఇదే**

**75 మిలియన్ డాలర్ల పెట్టుబడి...3వేల మందికి కొత్తగా ఉద్యోగాలు**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

హైదరాబాద్ : హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు' అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం. ఇది హైదరాబాద్‌కున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం' అని పేర్కొన్నారు. '4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఐటీ, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్,

(మిగతా 2వ పేజీలో)

# సృష్టి ఉన్నంతకాలం సంస్కృతి ఉంటుంది

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే లక్ష్యం**

**బతుకమ్మ సంబరాల్లో మంత్రి సీతక్క**



కరీంనగర్ : సృష్టి ఉన్నంత కాలం మన సంస్కృతి బతికి ఉంటుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం కరీంనగర్ పూలే మైదానంలో మున్సిపల్ కార్పొరేషన్, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బతుకమ్మ సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలనేదే సీఎం రేవంత్ లక్ష్యమన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో సీఎం ముందుకు పోతున్నారన్నారు. ఆడబిడ్డలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నానని తెలిపారు. 39 మంది ట్రాన్స్ జెండర్లకు ట్రాఫిక్ సహాయకులుగా సీఎం ఉపాధి కల్పించారని, వారికి మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల సంక్షేమం కోసం సీఎం కృషి చేస్తున్నారని

(మిగతా 2వ పేజీలో)

# ఓయూలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## ఉద్యోగులతో బతుకమ్మ ఆడిన మంత్రి కొండ సురేఖ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 ..... తెలంగాణ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పూల పండుగ బతుకమ్మ ఉత్సవాలను బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం వైభవంగా నిర్వహించింది. పచ్చని క్యాంపస్ లో తీరొక్క పూలతో ఓయూ మహిళా ఉద్యోగులు పేర్చిన బతుకమ్మలను ఒక్క చోట చేర్చి... ఆట, పాటలతో తెలంగాణ బతకుచిత్రాన్ని ఆవిష్కరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం, శోభారాణి మొలుగరం అధ్యక్షతన జరిగిన బతుకమ్మ ఉత్సవాలకు రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ మాత్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి ఆయువుపట్టుగా పేర్కొన్నారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగుల ఐక్యతకు ఈ సంబరాలు నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని, గొప్పతనాన్ని ఐక్యంగా ప్రపంచానికి చాటాలని, భవిష్యత్తు తరాలకు అందించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సహకారంతో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన, ప్రశాంతమైన ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఇక్కడి ఉగ్యోగులతో కలిసి బతుకమ్మ ఆడటం ఆనందంగా ఉందని మంత్రివర్యులు కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. ప్రజా పాలనలో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కీలక భూమిక పోషించాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత ఉద్యోగులతో కలిసి రాష్ట్ర మంత్రి వర్యులు కొండా సురేఖ, శ్రీమతి శోభారాణి మొలుగరం మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఆట పాటలతో ఉద్యోగులు సందడి చేశారు. ఈ వేడుకల్లో విశ్వవిద్యాలయ ఎన్.జి.ఓ. అసోసియేషన్, టెక్నికల్ స్టాఫ్, ఉద్యోగ సంఘాల నుంచి మహిళా ఉద్యోగులు కలసికట్టుగా పాల్గొని ఐక్యమత్యం స్ఫూర్తి, సామాజిక అనుబంధాన్ని చాటి చెప్పారు. ఆయా విభాగాలకు చెందిన మహిళా సిబ్బంది సాంప్రదాయ జానపద పాటలను లయబద్ధంగా పాడుతూ కార్యక్రమాన్ని ఉల్లాసభరితం చేశారు. సాంస్కృతిక వారసత్వం, జీవితం, ప్రకృతి, స్త్రీత్వం గురించిన కథలను తెలిపే ఎన్నో బతుకమ్మ పాటలతో ఉస్మానియా క్యాంపస్ పండుగ శోభను నింపుకుంది.

# రీజనల్ రింగ్ రోడ్డును అలైన్మెంట్ మార్పు చేయాలి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 24 : చౌటుప్పల్ మండలం మందల్లగూడెం సింగరాయ చెరువు తూర్పు గూడెం కుంట్ల గూడెం త్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు కోల్పోయిన రైతులతో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ ను మార్పు తదితర సమస్యలపై సిపిఎం పార్టీ డిమాండ్ రైతులతో మాట్లాడకుండా గ్రామసభలు నిర్వహించకుండా భూ సేకరణ ఎలా చేస్తారని ప్రశ్నించగా బలవంతంగా రైతుల భూములను తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నారు రైతుల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరిస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు కొండే శ్రీశైలం,చప్పిడి రాఘవరెడ్డి,బోరం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సింగల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి,చప్పిడి లక్ష్మారెడ్డి,గ్రామ రైతులు మామిడి జంగారెడ్డి,వల్లూరి భోగయ్య, వెలగ నర్సిరెడ్డి, జంగిలి కృష్ణ,చప్పిడి భూపాల్ రెడ్డి, మంద బుచ్చిరెడ్డి,చప్పిడి రఘునాథరెడ్డి, కందటి వంశి రెడ్డి,గంగాదేవి నరసింహ,మంద భూపాల్ రెడ్డి,సుర్కంటి ప్రభాకర్ రెడ్డి,చిందం శ్రీను,భాస్కర్ రెడ్డి,కొండే లింగయ్య,అంజయ్య, చప్పిడి శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# మినిమం టైం స్కేల్ వర్తింపజేయలని కోరుతూ ఓయూలో నాన్-టీచింగ్ ఉద్యోగుల బైక్ర్యాలీ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 24...ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఓయూ ఎన్ సీసీ గేట్ వరకు ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల "బైక్ ర్యాలీ" తీశారు.ఓయూ లో దీర్ఘ కాలికంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్న ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు "మినిమం టైంస్కేల్" ను వర్తింపజేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో బైక్ ర్యాలీ తీయడం జరిగినది. ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రదానకార్యదర్శి చేర్యాల.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగిణి, ఉపాధ్యక్షులు:డాక్టర్.కె. వీరేశం,యారాల.రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్: కట్కూరి. శ్రీకాంత్,యూ. చంద్రశేఖర్, మహ్మద్.ముజాహెద్, మహ్మద్.హుస్సేన్ పాషా, సెక్రెట రీలు: యం. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ.మన్నే వెంకట్ ముదిరాజ్ ,మరియు శివకుమార్, రాజ్యలక్ష్మి, రోసిలిన్, రంగన్న,కృష్ణ,గీత,అంబరాని,ప్రభాకర్, వెంకట్ రెడ్డి, దినేష్, శ్రీనివాస్, సీతయ్య పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లాలో రైతులకు యూరియా కష్టాలను తీర్చి పంట పొలాలను కాపాడాలి ::: బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతులకు యూరియా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జిల్లాలో పూర్తిస్థాయిలో యూరియా అంధక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే సమస్యను పరిష్కారం చేయడం కోసం వ్యవసాయ అధికారులతో మాట్లాడి రైతు సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. యూరియా ఖరీఫ్ సీజన్లో సొసైటీలకు వచ్చిన సొసైటీ నుండి రైతులకు యూరియా అందాల్సి ఉన్న ఆ ప్రయత్నం జరగలేదని వారు తెలిపారు వీటి పైన కూడా విచారణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## 29, 30న బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్

మిర్యాలగూడ , సెప్టెంబర్ 24:-(వార్తమిర్రర్) : దసరా పండుగ సందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈనెల 29, 30న మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. వాలీబాల్ పోటీల బ్రోచర్లను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, అడావత్ అశోక్ నాయక్ లు ఆవిష్కరించారు. వాలీబాల్ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ 600 రూపాయలు చెల్లించాలన్నారు. క్రీడాకారులకు భోజనం, వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతి రూ.25 వేల రూపాయల తోపాటు కప్, రెండో బహుమతి రూ. 20 వేలు కప్, మూడో బహుమతి రూ.15 వేలు కప్, నాలుగో బహుమతి రూ.12 వేలు, కప్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏ మండలానికి సంబంధించిన క్రీడాకారుడు ఆ మండలానికి ప్రాతినిధ్యం వహించాలని, ఎంపైర్లదే తుది నిర్ణయమన్నారు. రొటేషన్ పద్ధతిలో క్రీడలు నిర్వహించబడతాయన్నారు. 9542265996, 6302692909, 9000222862 క్రీడాకారులు ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.



## పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న సిద్దును పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్, మాజీ ఎమ్మెల్యేలు రాష్ట్రంలో ఆరాచక పాలన: జగదీష్ రెడ్డి

మిర్యాలగూడ , సెప్టెంబర్ 24:- (వార్త మిర్రర్) యూరియా కోసం ధర్నా చేసిన గిరిజన యువకుడు సాయి సిద్దు నాయక్ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి వాడపల్లి పోలీసులు కొట్టిన సందర్భంగా సిద్దును దామరచర్ల మండలం కొత్తపేట తండాలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, భూపాల్ రెడ్డి, భగత్ కుమార్,విజయసింహా రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవిక, అరాచక రాజ్యం నడుస్తోంద పోలీస్ లను అడ్డం పెట్టుకొని అరాచక పాలన చేస్తుండు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చెప్తే అక్రమ కేసులు పెట్టి దాడులు చేస్తున్నారు పోలీసులు కొత్తపేట తండా లో యూరియా ధర్నాలో పాల్గొన్నందుకు సాయి సిద్దు అనే గిరిజన యువకుణ్ణి పోలీసులు ఇంతలా కొడతారా, ఇంత దారుణం ఉంటుందా, విచక్షణ రహితంగాపోలీసులు కొట్టారన్నారు. అసలు దోషులు కాంగ్రెస్ నాయకులు, హామీలు ఇచ్చి ఎగొట్టారు కాంగ్రెస్ నాయకులను కొట్టాలి కాని సాయి సిద్దును కొట్టిన పోలీసులులపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతే జిల్లా ఎస్పీ పోలీసులను వెనకేసుకొని వస్తున్నారన్నారు. జిల్లాలో ఎస్పీలు కాంగ్రెస్ నాయకులు లాగా పని చేస్తున్నారన్నారు. జిల్లాలో అమాయకులను కేసుల్లో ఇరికించి కొడుతున్నారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది, యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందని ఇంత పనికిమాలిన ప్రభుత్వం ఎక్కడ లేదన్నారు. ఈ జిల్లాలోనే యూరియా కోసం లైన్లో నిలబడి తోపులాట జరిగి గాయపడి ఓ గిరిజన మహిళ చనిపోయిందని అయిన సిగ్గు లేదు ప్రభుత్వానికన్నారు. కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారన్నారు. యూరియా మిర్యాలగూడలో యూరియా లారీలను పక్కదారి పట్టిస్తున్నారు, ఎమ్మెల్యే లే యూరియా దందా చేస్తున్నారన్నారు. సిద్దు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబం దిక్కేవరు పని చేసుకోలేంతగా బాగా కొట్టారని పోలీసులను సెస్పెండ్ చేయాలనీ ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలాజీనాయక్, ఎ.హాతిరాంనాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, బాబయ్య , కుర్ర శ్రీనునాయక్, ధనావత్ ప్రకాష్ నాయక్, శ్రీనునాయక్, లింగా నాయక్, పిసికె ప్రసాద్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు..



## ప్రాథమిక వసతుల కోసం మున్సిపల్ కమిషనర్ కు వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24: జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో గల 3వ వార్డ్ శివాజీ నగర్ కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కి వినతి పత్రం సమర్పించారు. వార్డులో ఇప్పటికీ సి.సి. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడంతో వర్షాకాలంలో బురద, మురుగు సమస్యలు అధికమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేకపోవడం వలన రాత్రివేళ బయటకు వెళ్ళడం కష్టమవుతోందని నివాసులు తెలిపారు. చిన్నపాటి వర్షానికి బురదమయమై పాఠశాలకు వెళ్లే విద్యార్థుల వ్యాన్లు, టాక్సీలు మట్టిలో దిగబడుతున్నాయని, కనీస సౌకర్యాలు కల్పించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులు త్వరితగతిన చేపట్టాలని వారు కమిషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వారితో మాట్లాడుతూ.. రాయికల్ పట్టణంలో ఎక్కడెక్కడ సిసి రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల అవసరాలు ఉన్నాయో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఖచ్చితంగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గంగవ్వ,మానస,రమ,జ్యోతి, లక్ష్మి,లత,జయసుధ,పద్మ, రజిత,శ్వేత తదితరులు ఉన్నారు.



## భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 24 : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని దొరవారి ఇంటిముందు కచ్చీరు వద్ద భవాని యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం ని సుర్వీ కృష్ణ జంగమ్మ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ చేయని విధంగా దుర్గామాత ఉత్సవాలను భవానీ యూత్ వారు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాలల్లో అన్నదానం మహా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్ గుప్తా, బీజేపీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశం గౌడ్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి దూడల అశోక్ గౌడ్, అన్నమోని గోవిందరాజ్, రాజపేట అశోక్ గౌడ్, బొబ్బిళ్ళ సుభాష్,వరగంటి మహేందర్ గౌడ్, పల్లె వనజాత, బొబ్బిళ్ళ యశోద, వరగంటి మమత, మారుపాక అంజలి, వరగంటి హారిక, కాసాని ఐలమ్మ, మధుబాల, ఒరగంటి అమరేందర్ గౌడ్, మారుపాక మహేష్ గౌడ్, ప్రభాస్ రాజ్, సాయి, వినీత్, వరుణ్, శంకర్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.



## రక్షకభటులకు ఆరోగ్యరక్షణగా సహస్ర ఫౌండేషన్ ::: చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్

వార్తమిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 24 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని స్థానిక రక్షక భటుల కార్యాలయంలో ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మథ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బందికి సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ హోమియో వ్యాధి నివారణ ఔషదాలు పంపిణి బుధవారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో అంటూవ్యాధులు ప్రబలకుండా పోలీసులు ఆరోగ్య ఉంటేనే తమ విధిని సక్రమంగా నిర్వర్తిస్తారని అన్నారు.ముఖ్యంగా శరీరంలో కోలేస్ట్రాల్ ఎక్కువ ఉండడం చేత గుండె జబ్బులు వస్తాయని,ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 24 : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. బుధవారం రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం గౌడ్,ఉష్కాగుల శీను గౌడ్,అన్నెబోయిని గోవిందరాజు,తూర్పునూరు నరసింహ గౌడ్,నకిరేకంటి శ్రీశైలం, ఉదరి శ్యామ్,ఉదరి యాదయ్య ఆరుట్ల లింగస్వామి, గట్టు పవన్,గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఉదరి మారయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## అనాధలుగా మారిన మైనారిటీ పిల్లలకు ల అండగా నిలిచిన ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత

### భవిష్యత్తులో వారికి అండగా ఉంటూ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన మైనార్టీ దంపతులు ఎస్.కె అబ్బాస్ బి –వారి భార్య ఎస్ కె జిలానీ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా అనాధలుగా మారిన వారి ముగ్గురు కుమార్తెలను పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ మీకు అండగా ఉంటుందని తెలిపారు తన వంతు బాధ్యతగా వారికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.కె ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామం లో దసరా ఉత్సవాలు...





మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. సంగీత సిస్టర్స్ శ్రీమతి సంగీత కళ మరియు శ్రీమతి రాజ్యలక్ష్మి బృందం లలిత పాటలు అలరించాయి. శ్రీమతి కిరణ్మయి బోనాల బృందం "నవత్మిక" కూచిపూడి నృత్య రూపకం ఎంతగానో అలరించింది. సంచలన, సమ్మోహన, శృతి, స్వాతి, కృతి, తరుణిగా, అనన్య, స్తుతికళ్యాణ్, హర్షిత, శరణ్య, సహస్ర, ద్రితి, తన్వి, సరయు మొదలైన వారు నవదుర్గలుగ నర్తించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతోకలిసి ఆడుకున్నారు.



## మృతి చెందిన సంగరాజు లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినుడాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన సంగరాజు లక్ష్మమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు బాధ్యతగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఆధైర్య పడవద్దు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### తుళ్ల వీరేందర్ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన బొల్గం దివాకర్ గౌడ్



కల్వకుర్తి సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:– భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తుళ్ల వీరేందర్ గౌడ్ ను బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వారు ప్రమాణ స్వీకారం అనంతరం వారికి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ బీజేపీ యువ నాయకులు బొల్గం దివాకర్ గౌడ్ఈ సందర్భంగా వారు రాష్ట్ర స్థాయిలో పార్టీ ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ తోడుబాటును అందిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని తుళ్ళ వీరేందర్ గౌడ్ సూచించారు.



## అనధికార బాణసంచా స్టాల్స్ నిషేధం, అనుమతులు ఉంటేనే బాణాసంచా దుకాణాలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 24:–( వార్త మిర్రర్) అన్ని అనుమతులుంటేనే బాణాసంచా దుకాణాలకు అనుమతినిస్తామని మిర్యాలగూడ తహసీల్దార్ ఎస్. సురేశ్ కుమార్, మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి యాదగిరి తెలిపారు. బుధవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ దసరా, దీపావళి పండగల సందర్భంగా అనధికార బాణసంచా స్టాల్స్ ను పూర్తిగా నిషేదించామని వారు తెలిపారు. స్టాల్స్ పెట్టాలనే వారు మున్సిపాలిటీ తాహ్ తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు. అగ్నిమాపక శాఖ నుండి తప్పనిసరిగా నిరభ్యంతరం ధ్రువీకరణ పత్రం తీసుకోవాలన్నారు. స్టాల్స్ లో తప్పనిసరిగా అగ్నిమాపక యంత్రం, ఇసుక, నీటి బకెట్లు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. నివాసాలకు దూరంగా స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలంనారు. స్టాల్స్ కు మధ్య దూరం పాటించాలని కోరారు. రేకుల షెడ్డులోనే ఏర్పాటు చేయాలని, దారులుండాలన్నారు. పొగత్రాగరాదు బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## తప్పుడు పత్రాలతో అనుమతులు పొంది ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను తొలగించాలని గ్రామస్తుల పిర్యాదు....



మియాపూర్ వార్త మిర్రర్ : అధికారులను తప్పుదారి పట్టించి తప్పుడు పత్రాలతో అనుమతులు పొంది ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను తొలగించాలని కోరుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ లోనీ మక్తా మహబూబ్ పేట్ గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయం లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సతీష్ అనే వ్యక్తి అక్రమంగా బోర్ వేసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటి వ్యాపారం చేస్తున్నాడని, దీంతో గ్రామంలో మిగతా వారి ఇండ్లలోని బోర్లు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయమై గతంలో స్థానిక ఎమ్మార్వో కు పిర్యాదు చేయగా అధికారులు వచ్చి ప్లాంట్ ను సీజ్ చేసి మళ్ళీ ప్రారంభించవద్దని హెచ్చరించారు. కానీ కొన్ని రోజుల్లోనే అధికారుల్ని మ్యానేజ్ చేసుకొని ఆనుమతులు తెచ్చుకొని తిరిగి ప్లాంట్ ను కొనసాగిస్తుండడం తో గ్రామం లోని బోర్లు ఎండిపోతున్నాయని తెలిపారు. నిబంధనల ప్రకారం బోర్ కు ప్లాంట్ కు 200 మీటర్ల దూరం ఉండాలి కానీ 25,35 మీటర్ల దూరం లోనే వాటర్ ప్లాంట్ ఉందని, ప్లాంట్ యజమాని ఇంటి పక్క వారిని కలుపుకొని అడ్డదారిలో ప్లాంట్ ఏర్పాటు చేశాడని, దాన్ని వెంటనే తొలగించాలని కోరారు. లేదంటే గ్రామస్తులందరం ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సార రవీందర్, గుండె గణేష్ ముదిరాజ్, పి. శ్రీనివాస్ గౌడ్, సారా రాము, సారా కృష్ణ, గంగారం నర్సింగరావు, జె శ్రీనివాస్ తదితరులున్నారు.

## పలు సమస్యలపై సమీక్షా సమావేశం....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ శ్రీమతి ప్రశాంతి మరియు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఉప కమిషనర్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,అవసరమున్న చోట రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుంది అని, విధి దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ మెహ్రా ,ఏ సీ పీ వెంకటరమణ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ మాఫియా గ్యాంగ్ ఆక్రమణల నుండి నా భూమినీ కాపాడండి.. సయ్యద్ మీర్



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హఫీజ్‌పేట గ్రామం శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం. 78 వద్ద గోల్డ్ స్టోన్ ప్రసాద్ కీ చెందిన సైరస్ ఇన్వెస్ట్ మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముంబయి, సవేరా కన్స్ట్రక్షన్ కంపెనీ నుండి క్రాఫ్ట్ అల్లో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొనుగోలు చేసినట్టు నకిలీ పత్రాలు సృష్టించి. ల్యాండ్ మాఫియా గ్యాంగ్ సభ్యులు వేదాం అగర్వాల్, గోపాల కృష్ణ అక్రమంగ 20 మంది అనుచరులతో జె సి బి తో టిప్పర్ వ్యాన్ లతో స్టేటస్కో ఉన్న భూమిలో కీ దౌర్జన్యం తో చొరబడి చదును చేసి, చెట్ల ను నరికేసే కార్యక్రమం లను చేపట్టారు అని సయ్యద్ మీర్ అనే వృద్ధుడు మంగళ వారం ఈ వాట్సాప్ ద్వారా ఫిర్యాదును సైబరాబాద్ కమిషనరేట్ కు ఏ సీ పి, ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ ల కి పిర్యాదు చేశారు. దాదాపు 3.00 ఎకరాల భూమి కి సంబంధించిన అన్ని పార్టీలు స్టేటస్ కో నిర్వహించాలని ఆదేశించినప్పటికీ, భారత సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్.నం. 1797 ఆఫ్ 2023లో ఆదేశించింది. సర్వే నంబర్ 77 నుండి 80 హఫీజ్‌పేట గ్రామానికి సంబంధించి బ్యాచ్, రాష్ట్ర ప్రభుత్వం కూడా స్టేటస్ కో ఆర్డర్ ప్రభావంపై మెమో జారీ చేయడం ద్వారా స్టేటస్ కో ఆర్డర్‌ను ధృవీకరించింది. కొంతమంది మూడవ పార్టీలు నకిలీ పత్రాలు సృష్టించి, అక్రమ హక్కుదారుల ఆధారంగా మా ఆస్తిని ఆక్రమించడానికి దౌర్జన్యం తో కొంత మంది బౌన్సర్ లను వెంటేసుకుని జేసిబి తో చదును చేస్తూ ప్రయత్నిస్తున్నారు. మేము చాలా కాలంగా నైతికంగా ఆస్తిని కలిగి ఉన్నాము. ఇటీవల గౌరవనీయులైన సుప్రీంకోర్టు ఎస్ ఎల్ పి.నం. 2373–2377 ఆఫ్ 2020 , బ్యాచ్ తేదీ: 15–06–2023లో మూడవ పార్టీల వాదనలను తోసిపుచ్చింది (పారా.నం. 195) మరియు 2017 యొక్క ఎ.ఎస్.నంబర్.196 లోని అప్పీలేట్ కోర్టు కూడా సైరస్ ఇన్వెస్ట్‌మెంట్స్ ముంబై ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆరోపించిన పత్రాన్ని పక్కన పెట్టింది, దానిని చెల్లనిదిగా నిర్ధారించింది తేదీ 02–12–2023 హపీజ్ పేట్ 2011లో సర్వే నెం. 78 హఫీజ్‌పేట్ గ్రామంలోని సబ్జెక్ట్ భూమిపై ఇలాంటి పరిస్థితి తలెత్తింది. మేము సి ఆర్ ఎల్ పి.నంబర్.3225 అఫిడవిట్ 2011ని దాఖలు చేసాము. హైకోర్టు రెండు పార్టీలను మియాపూర్ పోలీస్ స్టేషన్ ముందు హాజరు కావాలని ఆదేశించింది, వారి వాదనలకు సంబంధించి రెండు పార్టీల పత్రాలను ధృవీకరించడానికి , మూడవ పార్టీలు ఎప్పుడూ పోలీస్ స్టేషన్‌కు రాలేదు మరియు అప్పటి నుండి మేము భూమిని స్వాధీనం చేసుకున్నాము.కాబట్టి ఎస్ హెచ్ వో మియాపూర్‌ను మా సర్వే నంబర్ నెం.78 హఫీజ్‌పేట్ విలేజ్ లోని దాదాపు 3 ఎకరాల ఆస్తిలో అక్రమంగా ప్రవేశించినందుకు అక్రమ హక్కుదారులపై ఎఫ్ ఐ ఆర్ ను నమోదు చేయమని అభ్యర్థించండము అయినది కోర్టు ఆదేశాల ప్రకారం మేము ఆస్తిని స్వాధీనం చేసుకున్నాము, మేము ఆ ఆస్తిపై పోలీసు రక్షణను కూడా పొందాము, 2010 తేదీ 14–04–2011న సి ఆర్ ఎల్ పి.నంబర్.3225లోని హైకోర్టు కోర్టు ఆదేశాల ప్రకారం ప్రధాన లింక్ పత్రాలను, ముఖ్యంగా ఆరోపించిన మూడవ పక్షాల లింక్ పత్రాలను ధృవీకరించమనీ ఎస్ హెచ్ వో మియాపూర్ ను ఆదేశించారు. అందువల్ల సైబరాబాద్ కమిషనరేట్ కు సయ్యద్ మీర్ తండ్రి పేరు అబ్దుల్ రెహమాన్ ఈ వాట్సాప్ ఫిర్యాదును అందించామని విలేఖరుల సమావేశంలో తెలిపారు. సయ్యద్ మీర్ మాట్లడుతూ ప్రతివాదుల నుండి మా భూమి నీ, మా ప్రాణాలని కూడా రక్షించాలి అని మియాపూర్ సీఐ కీ సమాచారం అందించి వారిని కలవడం కూడా జరిగింది అని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

## హెచ్ సి ఏ హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవం..

### రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది మంత్రి శ్రీధర్ బాబు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందనీ రాష్ట్ర ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. హైటెక్ సిటీలోనీ సత్వ నాలెడ్జ్ పార్క్ లో ఏర్పాటు చేసిన హెచ్ సి ఏ హెల్త్ కేర్ సెంటర్ ను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ యొక్క పూర్తి ప్రపంచ పర్యావరణ వ్యవస్థకు ప్రవేశ ద్వారమని మేము విశ్వసిస్తున్నామన్నారు. ప్రముఖ ఆసుపత్రులు, ఏపీఐలు, ఔషధాలు, బయోలాజిక్స్, స్పెషాలిటీ ఔషధాలు, వ్యాక్సి న్ లను ఉత్పత్తి చేసే 800 కంటే ఎక్కువ ఫార్మా కంపెనీలు, ఆర్ అండ్ డి కేంద్రాలు, ఆవిష్కరణలను నడిపించే ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీల ఉనికితో, తెలంగాణ అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాల కేంద్రాలలో ఒకటిగా రూపుదిద్దుకుందనీ తెలిపారు. నాణ్యత విశ్వాసం అత్యున్నత ప్రమాణాలను కొనసాగిస్తూ సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించే వ్యూహాన్ని అందించడం దీని లక్ష్యమని. భారతదేశంలో హెచ్ సి ఏ హెల్త్ కేర్ సెంటర్ మొట్టమొదటి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను స్వాగతించేందుకు మేం గర్విస్తున్నామని ఇది ఆరోగ్య సంరక్షణ, ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మా ప్రయాణాన్ని మరింత వేగవంతం చేయడంలో సహాయపడే ఒక మైలురాయని పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రం ప్రారంభం ఈ ప్రాంతంలో మా సామర్థ్యాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యాన్ని ప్రతిబింబిస్తుందనీ, ఈ ప్రాంతం పట్ల దీర్ఘకాలిక నిబద్ధతను ఇది చాటిచెబుతుందని హెచ్ సి ఏ హెల్త్ కేర్ గ్లోబల్ కెపాబిలిటీ నెట్వర్క్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ అన్నారు. అసాధారణ ప్రతిభ , ఆవిష్కరణలపై నిర్మించిన సంస్కృతితో, మానవ జీవితాన్ని సంరక్షించడం, మెరుగుపరచడం అనే తన లక్ష్యాన్ని కొనసాగించడానికి హెచ్ సి ఏ హెల్త్ కేర్ కు మరింతగా వీలు కల్పించే వాతావరణాన్ని సృష్టించడం పై మేం దృష్టి సారించామని అన్నారు. హెచ్ సి ఏ హెల్త్ కేర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, హైదరాబాద్ సెంటర్ హెడ్ అతుల్ కపూర్ మాట్లాడుతూ, "హెచ్ సీఏ హేల్త్కేర్ కరుణ అనేది జీవితాలను మార్చడానికి ఆవిష్కరణలతో కలుస్తుంది. మా ఆసుపత్రులు, సంరక్షణ బృందాలకు సేవలందించే సామర్థ్యాలను నిర్మించడంలో, అభివృద్ధి చేయడంలో సహాయపడటానికి మేం సంతోషిస్తున్నాం. ప్రజలకు ఆరోగ్యకరమైన రేపటిని అందించడం అనే మా ఉద్దేశ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మేం కట్టుబడి ఉన్నామని అన్నారు. హైదరాబాద్ లోని హెచ్ సీ ఎ హెల్త్ కేర్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ కీలకమైన కార్యాచరణ మద్దతును అందించి, ఆవిష్కరణ, భాగస్వామ్యంపై కంపెనీ దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తుందని భావిస్తున్నారు. నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల సమూహం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, హెచ్ సి ఏ హెల్త్ కేర్ లక్ష్యం, విలువలు, వ్యూహాత్మక దృష్టితో సాంస్కృతిక సమ్మేళనం కారణంగా సమగ్ర భౌగోళిక అంచనా తర్వాత హైదరాబాద్ ను ఎంపిక చేశామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు

### - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డీ



కల్వకుర్తి సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:–వెల్దండ మండలం పలుగు తండా గ్రామ పంచాయతీలోఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ –సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి–మొబైల్ హెల్త్ క్యాంప్(నాల్గవ క్యాంప్) విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరంలో దాదాపుగా 250 మందికి గ్రామస్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, నిపుణులైన వైద్యుల బృందంతో వారి వారి రిపోర్ట్ ప్రకారం ఆరోగ్య పరిరక్షణకు తగు సలహాలు,సూచనలతో పాటు,అందరికి కూడా సుంకిరెడ్డి గారు సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంలోసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ"ఆరోగ్యమే మహాభాగ్యం అని,ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ఉచిత ఆరోగ్య సేవలు చేరే వరకు ఈ మెడికల్ క్యాంపులు కొనసాగుతాయని, ప్రజల అభివృద్ధి, ఆరోగ్య రక్షణ కోసం ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని,మారు మూల గ్రామాల ప్రజలకు కూడా ప్రాథమిక ఆరోగ్య సేవలను అందిస్తూ,ప్రతి అందరికి వైద్య పరీక్షల నిర్వహణతో వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ,ఆరోగ్యవంతమైన కల్వకుర్తి గా చూడడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు శంకర్ కొండ తండా మాజీ సర్పంచ్ నారాయణ,మాజీ ఉప సర్పంచ్ రవీందర్, సీనియర్ నాయకులు రమేష్ నాయక్,గేమ్య,బిచ్య నాయక్,రాజు,జీవుల, హర్యా,భాస్కర్,రఘు,సాయి,నరసింహ,గోప్య,లతో పాటు పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సినీ నటుడు పృథ్వీరాజ్ ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి : సెప్టెంబర్ 24: వార్త మిర్రర్:

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం ఎస్విబిసి మాజీ చైర్మన్, సినీ నటుడు పృథ్వీరాజ్ దంపతులు అర్చకులు ప్రమోద్ ఆధ్వర్యంలో స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి పృథ్వీరాజ్ దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, హనుమంతు, గోపాల్ ఉన్నారు.



## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న..యేలిమేటి అమరేందర్రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 :మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని మామిడి పల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన కళ్యాణ వేడుకలో పాల్గొన్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,పీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్, మంకాల భాస్కర్, కుమ్మరి చెన్నయ్య, బాను ప్రసాద్,ఇసంపల్లి రాజు, అదిల్ల రజినీకాంత్, కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.





## అన్నపూర్ణదేవి అవతారంలో అమ్మవారు

మిర్యాలగూడ , సెప్టెంబర్ 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రుల మహోత్సవములు 25వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంతో భక్తులకు దర్శనమిస్తుంది అన్నపూర్ణ దేవి అవతారంలో ప్రజలకు కడుపు నిండా తిండిబెట్టే అభయ హస్తమించే తల్లిగా దర్శనమిస్తుందని ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శ్రీ కనకదుర్గాదేవి ఆలయాన్ని మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాసు వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. గౌరు శ్రీనివాస్ ను శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ నిర్మాణకర్త బంటు వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పాడిపంట పశువు, శిశువు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామములో వరి పంటలు ఎక్కువ దిగుబడి వచ్చి రైతులు ఆనందంతో తులతూగాలన్నారు. కార్యక్రమంలో గుంటి గోపి, గుంటి శ్రీనివాస్, రాయపూడి లవకుమార్, రావిరాల శంకర్, మేరెడ్డి వెంకట్రెడ్డి, కన్నేకంటి శంకరయ్య, మేరెడ్డి సుగుణ, కె లలిత, రాములు, వెంకన్న, వీరయ్య సునీత, కవిత పాల్గొన్నారు.



## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- రావిచెడు గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెలకుంట తండాలో జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ ఇరుముడి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సేవాలాల్ వారసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సేవాలాల్ వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత తమ పైన ఉందని సూచించారు. రానున్న తరాలకు సేవలాల్ మహారాజ్ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పాలని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలో గిరిజనులపై కుట్ర జరుగుతుందని గిరిజనులందరూ ఒక్కతాటిపై కొచ్చి తమ జాతిపై జరుగుతున్న అన్యాయాన్ని ఖండించడానికి ఏకం కావాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ కృష్ణ నాయకులు ధర్మ హుణ్య తిరుపతి భీమ్లాల్ గాస్య భాస్కర్ సందీప్ వినోద్ శంకర్ స్వాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ ద్వారా వ్యక్తిత్వ వికాసం

### ఎన్ఎస్ఎస్ డే లో ప్రిన్సిపాల్. భీమార్జునరెడ్డి

మిర్యాలగూడ , సెప్టెంబర్ 24:-( వార్త మిర్రర్) విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో పాల్గొనాలని, సామాజిక సేవ జీవితంలో భాగమైనప్పుడు విద్యార్థుల వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు శ్రీ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి అన్నారు. జాతీయ సేవా పథకం దినోత్సవం (ఎన్ఎస్ఎస్ డే) సందర్భంగా బుధవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ 1969లో మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం యువతలో సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఏర్పాటు చేయబడిందని, వ్యక్తిగత ప్రయోజనాన్ని కాకుండా సమాజం కోసం జీవించమని ఎన్ఎస్ఎస్ సూత్రవాక్యమన్నారు. దీనిని మనమందరం ఆచరణ పూర్వకంగా చూపాలన్నారు. విద్యార్థులు జాతీయ సేవలో చురుకుగా పాల్గొని, సామాజిక అవసరాలను తెలుసుకొని వాటికి అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలోని రుగ్మతలను తొలగించడంలో, మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు తమవంతు కృషి చేసి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. గ్రామీణాభివృద్ధికి తోడ్పడడం, దేశ సేవలో భాగస్వాములుగా తయారు చేయడం ఎన్ఎస్ఎస్ ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, సమసమాజ స్థాపనలో తమ వంతు పాత్రను



కొనసాగించాలని అప్పుడే మానవ జీవితం సార్ధకత పొందుతుందన్నారు. ఈ రోజు ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌కి ప్రేరణను కలిగించే రోజు అని, దేశానికి సేవ చేసే మనోభావాన్ని ఈ రోజు మరింత బలంగా జ్ఞాపకం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం అధికారులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంఘటితంగా ఉందాం... ఐకమత్యాన్ని చాటుదాం..

### ఈనెల 26న కందుకూరులో జరిగే టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి.

### కామల్ల ఆంజనేయులు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 : సంఘటితంగా ఉండి జర్నలిస్టుల ఐక్యతను చాటుదామని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కామల్ల ఆంజనేయులు అన్నారు. ఈనెల 26న రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో జరిగే టీడబ్ల్యూజెఫ్ జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని టీడబ్ల్యూజెఫ్ మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షులు డి రాందాస్ తో కలిసి బాలాపూర్ చౌరస్తా లోని ఓ హెూటల్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్తు సంక్షేమ పథకాలు, నైతిక విలువల పరిరక్షణలపై చర్చకు వేదికగా నిలుస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు భద్రత మరియు హక్కులు, వేతనాల సమర్థత, ఉద్యోగ భద్రత, వృత్తి నైతికత మరియు సమాజంపై బాధ్యతల పరిరక్షణ,తదితర అంశాలను చర్చించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. హలో జర్నలిస్టు... చలో కందుకూరు..అంటూ జర్నలిస్టులందరినీ సమూహబద్ధంగా కదిలి రావాలని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు,



ఉద్యోగ భద్రత కార్డులు తదితర డిమాండ్లను నెరవేర్చుకునే దిశగా ముందుకు సాగాలని అన్నారు. మన ఐక్యతను, శక్తిని చాటుదామని పిలుపునిచ్చారు. మహాసభలో పాల్గొనడం ద్వారా జర్నలిస్టులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవచ్చని అన్నారు. జర్నలిస్టుల ఐక్యతే వారి శక్తి, ఈ మహాసభలో పాల్గొని సమస్యలపై ఏకమై మాట్లాడితే, భవిష్యత్తులో వృత్తి మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు బత్తిని గణేష్, జెల్ల జంగయ్య, గణేష్, మోహన్, రవి, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రూప్ సాగర్ షాపింగ్ మాల్ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 : రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్ దేవ్ పల్లి డివిజన్ దుర్గా నగర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన రూప్ సాగర్ షాపింగ్ మాల్ కు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి కి అడుగడుగునా ఘన స్వాగతం పలికిన గులాబీ శ్రేణులు మరియు రూప్ సాగర్ షాపింగ్ మాల్ యాజమాన్యం,..సబితా ఇంద్రా రెడ్డి రాక ఒక పండుగ శోభను తలపించింది.. అడుగడుగునా కరచాలనం చేస్తున్న దృశ్యాలతో శోభయానమానంగా మారిపోయినది దుర్గా నగర్ చౌరస్తా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ అనంతరము షాపింగ్ మాల్ యాజమాన్యం సబితా ఇంద్రారెడ్డి కి శాలువాతో ఘనంగా సన్మానించి బొకే ఇచ్చి మెమొంటోను జ్ఞాపికగా బహుకరించటం జరిగింది ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముందుగా రూప్ సాగర్ షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ కస్టమర్లకు మరింత మెరుగైన సౌకర్యం తో నాణ్యమైన వస్తువులను అందిస్తూ వ్యాపారంగంలో మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ సీనియర్ నాయకులు డి. రమేష్ ముదిరాజ్ నోముల రాము యాదవ్ జీవన్ దాస్ కే లక్ష్మీ అక్కం రఘు యాదవ్ మై సి



రెడ్డి మహేందర్ ముదిరాజు గంజి రాజు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిని అభివృద్ధి చేయడమే నా ధ్యేయం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కల్వకుర్తి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి 17 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, కల్వకుర్తి విద్య వైద్య పరంగా ఎంతో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని అన్నారు.150 కోట్లు రూపాయలతో డిజిటల్ గ్రంథాలయ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యావని, మున్సిపాలిటీ ఆడిటోరియానికి 200 కోట్లు, మహబూబ్ నగర్ చౌరస్తా నుండి శివాజీ చౌక్ వరకు రోడ్డు నిర్మాణం కొరకు 200 కోట్లు, ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు 40 కోట్ల రూపాయలు, మంజూరు చేశారని, అలాగే కల్వకుర్తి మండలంలోని మూడు గ్రామ పంచాయతీలకు కరెంటు సబ్ స్టేషన్ లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.మూడు గ్రామ పంచాయతీలకు,జీడిపల్లి, సిలార్ పల్లి,తిమ్మరాశిపల్లి 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయడంతో ఎమ్మెల్యే కు, రేవంత్ రెడ్డికి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.విద్య,వైద్యం, ఉపాధి,కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యూరియా సమస్య త్వరలోనే తీరుతుందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం



విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని విద్యా శాఖ సభ్యులు చారకొండ వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి,కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, విద్యాశాఖ సభ్యులు వెంకటేష్,చంద్రకాంత్ రెడ్డి,భూపతి రెడ్డి,మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, కుడుముల చంద్రకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఎజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి,కొండల్, శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## మన ప్రాంత కరువు తీర్చడానికి వచ్చావ జానకమ్మ తల్లి నాలుగేండ్లుగా నీకోసం ఎదురు చూస్తున్నాం

### నిండిన చెరువు నీళ్లతో సంబర పడుతున్న సంస్థాన్ రైతు నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జానకమ్మ చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు నిండుకుండలా మారింది, అలుగు వద్దకు నీరు రావడంతో నారాయణపురం రైతు సంఘం నాయకులు ఆనందోత్సవాలతో జానకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, చెరువు నీళ్లతో ఆనందోత్సవాలతో కేరింతలు కొట్టారు, గత నాలుగు సంవత్సరాలుగా జానకమ్మ చెరువులో చుక్కనీరు లేకపోవడం ఈ చెరువుపై ఆధారపడ్డ మత్స్య కార్మికులు 400 కుటుంబాలు, వ్యవసాయంపై ఆధారపడ్డ వేల కుటుంబాలు 4 సంవత్సరాలుగా గంగమ్మ తల్లికి ఎదురు చూశారు, మత్స్యకారులు చాపల పెంపకానికి దూరమయ్యారు, ఈ జానకమ్మ చెరువు చలువతో నారాయణపూర్, చిమిర్యాల, కొత్తగూడెం, సిరి గూడెం, కురుమ గూడెం, సర్వేల వరకు ఎన్నో గ్రామాల రైతులకు ఎంతో ఉపయోగపడేది ఈ జానకమ్మ చెరువు, గత నాలుగు సంవత్సరాలుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్ని భారీ వర్షాలు వచ్చినా.! జిల్లావ్యాప్తంగా నిండని చెరువు లేదు, నిండని కుంటలు లేవు, కానీ సంస్థాన్ నారాయణపురం జానకమ్మ చెరువు మాత్రం ఒక్క చుక్క నీరు లేకుండా నాలుగు సంవత్సరాలుగా జానకమ్మ చెరువు నీరు కోసం ఇటు రైతులు మత్స్యకారులు ఎదురుచూసేవారు. ఈ నెలలో కురిసిన వర్షాలతో నేడు జానకమ్మ చెరువు నిండి సంస్థాన్ రైతుల, గ్రామ మత్స్యకారుల కుటుంబాల కళ్ళల్లో ఆనందాన్ని తెచ్చింది,



# సరైన ఆహార అలవాట్లతో పోషకాహార లోప నివారణ

**పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్**



మిర్యాలగూడ సెప్టెంబర్ 24:- (వార్త మిర్రర్) జాతీయ పోషకాహార మాసోత్సవం(పోషణ్ మాస్) సందర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సమాచార సంస్థ (సీబీసీ) ఆధ్వర్యంలో అందరికీ పోషకాహారంపై మిర్యాలగూడలో పోషణ అభియాన్ పై నిర్వహిస్తున్న మూడు రోజుల చాయా చిత్ర ప్రదర్శన, అవగాహన కార్యక్రమాన్ని శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ శాఖ, స్వయం సహాయ సంఘాల సభ్యులతో పాటు జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తాజా ఆహార మార్గదర్శకాలు, స్థూల-సూక్ష్మ పోషకాల ప్రాధాన్యం, ఆహారంలో పోషక వివరాలను గుర్తించే విధానం వంటి అంశాలతో కూడిన ఫోటో ప్రదర్శనను నిర్వహించారు. ఎగ్జిబిషన్ లో ప్రదర్శించిన వివిధ చిత్రాల వివరాలను సీబీసీ సహాయ సంచాలకులు జీ.కోటేశ్వర రావు ఎమ్మెల్సీ కి తెలిపారు. ఎన్ఐఎన్, ఎఫ్ఎస్ఎస్ఏఐల సమన్వయంతో కేంద్ర సమాచార సంస్థ ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించింది. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో అందరికీ పోషకాహారం ఇతివృత్తంపై మొత్తం 40 అంశాలను ప్రదర్శించారు. ఇలా తెలుగులో ఏర్పాటు చేయడం వల్ల సమాచారం మరింత ఎక్కువ మందికి చేరుతుందంటూ ఎమ్మెల్సీ ప్రశంసించారు. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ, న్యూట్రి హబ్ కూడా ఈ కార్యక్రమంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇప్పటికీ మహిళలు, చిన్నారుల్లో పోషణ లోపం కొనసాగడం విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోషకాహార అంశాలపై అవగాహనతో కూడిన సమాచారాన్ని ప్రజలందరికీ చేరవేయడంతో మార్పు రావాలనీఆకాంక్షించారు. పోషకాహారంపై సామాజిక అలవాట్లు, పరివర్తన తేవడమే పోషణ్ అభియాన్ లక్ష్యమన్నారు. రక్తహీనత నిర్మూలన, విటమిన్లు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడంపై, కౌమార బాలికలు, గర్భిణులు, బాలింతలపై మరింత శ్రద్ధ పెట్టాలని కోరారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కేవీ కృష్ణవేణి మాట్లాడుతూ ఈ నెల17 నుంచి అక్టోబరు 16 వరకు పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోషణ్ బీ పడాయి బీ పథకం అంగన్వాడీ కేంద్రాలను పోషకాహారం, విద్య అందించే సమీకృత హబ్లుగా మారుస్తుందని తెలిపారు. శారీరక, మానసిక వికాసం పెంపొందించి మంచి భవిష్యత్తు ఇస్తుందన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించేందుకు అందరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దాన్ని సాకారం చేసే దిశగా చేపట్టిన చిరు ప్రయత్నమే ఈ ఫొటో ఎగ్జిబిషన్' అని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ అర్బన్ ఐసీడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, వైద్యాధికారి డాక్టర్ సంజయ్ కుమార్, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ సతీష్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఆరోగ్య బతుకమ్మ పోటీలు కార్యక్రమంలో సీబీసీ ఆరోగ్య బతుకమ్మ, పోషక వంటలు పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ బహుమతులు అందచేశారు. అనంతరం ఆరోగ్య బతుకమ్మలతో ఆట పాటలు నిర్వహించారు. చిరుధాన్యాలబతుకమ్మ, కూరగాయల బతుకమ్మ, ఆకు కూరల బతుకమ్మలు ఆకట్టుకున్నాయి.

## సామాజిక తెలంగాణే లక్ష్యం గా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు వీడి జాగృతిలో భారీగా చేరికలు



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 : ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో సామాజిక తెలంగాణతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిఆర్ఎస్ కు చెందిన నాయకులు,కార్యకర్తలు బుధవారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి లో చేరారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ, ఆద్వర్యంలో కవిత సమక్షంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు వివిద పార్టీల నాయలులు కార్యకర్తలు బంజారా హిల్స్ లోని పార్టీ కార్యాలయం లో బుధవారం ,బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్రాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు వేదభవాని, కందుకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సభావట్ గణేష్ నాయక్, మాజీ ఎంపిటిసి ఎచ్ ఉండెల బాబురావు,యూత్ వింగ్ మాజీ మీడియా కోఆర్డినేటర్ శివరామక్రిష్ణా రెడ్డి పాటు సుమారు 200 మందికి పైగా జాగృతి తీర్థం పుచ్చుకున్నారు.వారికి జాగృతి అధ్యక్షురాలు కవిత బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జాగృతి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని సూచించారు.కప్పాటి పాండురంగారెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డిలు తదితరులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం అలుపెరగని పోరాటం చేశామని గుర్తు చేశారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఏ ఆదేశాలిచ్చిన సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో జాగృతి నాయకులు నవీన్ చారి అర్చన సేనాపతి,కోల శ్రీనివాస్,కంచర్ల శివారెడ్డి, సంపత్ కుమార్,రవీందర్ ముదిరాజ్,భూషణ్ గౌడ్ జంగయ్య గౌడ్ కిరణ్ కుమార్,యాదగిరి, శ్రీనివాస్, నవీన్ గౌడ్,అమ్రీన్ సుల్తానియా,లావణ్య తదితరుల పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మీటర్లు మంజూరు చేయాలి

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరి లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం పర్యటనలో భాగంగా ఇందిరమ్మ లబ్ధిదారులు తాము ఇంటి నిర్మాణం చేపడుతున్నామని విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోగా విద్యుత్ శాఖ అధికారులు ఆంక్షలు పెడుతున్నారని, విద్యుత్ మీటర్ల మంజూరు చేయించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాజీమంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సత్వరం స్పందించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంబంధిత జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారి సుదర్శనం, రాయికల్ విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తో చరవాణిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విద్యుత్ మీటర్ల సమస్యను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విద్యుత్ మీటర్ల మంజూరుకై నిబంధనలలో సడలింపుతో అర్హులైన వాళ్లకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, షాకీర్, బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్, రాకేష్, సింగని రమేష్, రాజారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి, కొత్తపెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ. 29.21 కోట్ల తో శరవేగంగా పునరాభివృద్ధి చేయబడుతున్న హాఫీజ్‌పేట రైల్వేస్టేషన్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 .....ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దార్శనికతతో, భారతీయ రైల్వేలు రైల్వే స్టేషన్లను భారీ స్థాయిలో పునారభివృద్ధి చేయడం ద్వారా ఒక పెద్ద పరివర్తనను చేపడుతున్నాయి. "అమృత్ భారత్ స్టేషన్ పథకం" (ఏ.బి.ఎస్.ఎస్.)కింద, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్లను రూ. 2,750 కోట్ల అంచనా వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు. ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఇవి ఉపయోగపడతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు, ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేసినప్పుడు ఈ మిషన్‌కు గొప్ప విశిష్టత లభించింది.ఈ జాబితాలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, లింగంపల్లి రైల్వే స్టేషన్ల ప్రధాన పునారభివృద్ధి కూడా ఉంది, వీటి కోసం ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున పనులు చేపట్టబడ్డాయి. రైలు ప్రయాణ నాణ్యతను తదుపరి స్థాయికి తీసుకువెళ్లడానికి భారతీయ రైల్వేలు "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్) అనే చొరవను చేపట్టింది. ఇది రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణముగా వివిధ కీలక అంశాల అభివృద్ధి పై ఆధారపడింది.హాఫీజ్‌పేట అమృత్ రైల్వే స్టేషన్అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణ వ్యాప్తంగా పునరాభివృద్ధి చేయబడుతున్న 40 రైల్వే స్టేషన్లలో హాఫీజ్‌పేట రైల్వే స్టేషన్ ఒకటి.హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగర ప్రాంతంలోని ముఖ్యమైన సబర్బన్ రైల్వే స్టేషన్లలో ఒకటిగానున్న ఈ స్టేషన్ సబర్బన్ గ్రేడ్ -3 (ఎస్.జి-3) గా వర్గీకరించబడింది. ప్రస్తుతం, ఈ స్టేషన్ ప్రధానంగా సబర్బన్ ప్రయాణీకులు మరియు స్వల్ప దూర రైళ్ల ప్రయాణీకుల అవసరాలను తీరుస్తోంది. స్టేషన్‌కు సగటున రోజుకు 9,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.ఈ స్టేషన్లో దాదాపు 60 ఎం.ఎం.టి.ఎస్ రైళ్లు మరియు 8 ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయి.హైదరాబాద్ నగరంలోని పశ్చిమ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి మరియు హాఫీజ్‌పేట స్టేషన్ పశ్చిమాన ఐటీ కంపెనీలకు దగ్గరగా ఉండటంతో, ఈ స్టేషన్ రోజురోజుకూ దాని ప్రాముఖ్యతను పెంచుకుంటోంది. హాఫీజ్‌పేట స్టేషన్ పునరాభివృద్ధికి అంచనా వ్యయం రూ.29.21 కోట్లు.అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన సౌకర్యాలుప్రస్తుత స్టేషన్ భవనానికి మెరుగుదలలు.స్టేషన్ ఆవరణ ప్రాంత అభివృద్ధి2 లిఫ్టులు మరియు 2 ఎస్కలేటర్ల తో పాటు 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్లాట్‌ఫామ్ పై కప్పు అదనంగా ఏర్పాటు ప్లాట్‌ఫామ్ ఉపరితలాన్ని మెరుగుపరచడంవెయిటింగ్ హాల్ పునరుద్ధరణటాయిలెట్ బ్లాక్స్‌పునరాభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి ప్లాట్‌ఫామ్ పై కప్పు, సర్క్యులేటింగ్ ఏరియా మరియు స్టేషన్ భవనం యొక్క నిర్మాణ పనులు పూర్తయ్యాయి.చివరి దశలో వెయిటింగ్ హాల్ పునరుద్ధరణతో పాటు స్టేషన్ భవనానికి మెరుగుదలలు.ప్లాట్‌ఫామ్ ఉపరితలం మెరుగుదల, లిఫ్టులు మరియు ఎస్కలేటర్‌లతో పాటు 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వేగంగా అభివృద్ధి చెందుతోంది.సూచిక బోర్డులు, టాయిలెట్ బ్లాక్‌లు, ముఖభాగం లైటింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి. పనులు వేగంగా జరుగుతున్నాయి. ఒకటి లేదా రెండు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది.



## కిష్టంపేట పద్మశాలి సంఘం భవనంకి ఎంపీ నిధులు మంజూరు ప్రొసీడింగ్ కాపీ అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట పద్మశాలి సంఘం భవనం నిర్మాణానికి 3 లక్షలు ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులు మంజూరు చేశారు. బుధవారం రోజున బీజేపీ రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్, పద్మశాలి సంఘం ప్రతినిధులకు ప్రొసీడింగ్ కాపీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు గౌరవ ఎంపీ కి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ గౌడ్, పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, గ్రామ అధ్యక్షులు ఆడెపు సురేష్, సీనియర్ నాయకులు నల్లాల మల్లేష్, నల్లాల మహేష్, భోగ హరికృష్ణ, పొట్టవత్తిని గంగాధర్, ఆడెపు మధు కృష్ణ, ఆకుల వెంకటేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు పోతు మురళి, ఉపాధ్యక్షులు ఆడెపు మహేందర్, కార్యదర్శులు ఆడెపు హరికృష్ణ, ఎలిగేటి మనోజ్, కోశాధికారి సిరిపురపు సతీష్, సంఘ సభ్యులు ఆడెపు ప్రభాకర్, ఆడెపు దయాకర్,భోగ నరేష్,గజేంగి వెంకటేష్, శ్రీను, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారికి సామూహిక కుంకుమార్చన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో దేవీ శరన్నవరాత్రుల వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలు గత 3 సంవత్సరాల నుండి నిరంతరాయంగా శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు తొమ్మిది రూపాలలో దర్శనమిచ్చే నవదుర్గలుగా, పదవ రోజున రాజరాజేశ్వరి అమ్మవారి గా భక్తజనులకు విజయాలను ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను ప్రసాదించే మాతగా పూజలు అందుకుంటుందని తెలియజేశారు. ఈ నవరాత్రుల్లో నిత్యం అమ్మవారి అర్చన అమ్మవారి వస్త్రాలంకరణ నిత్య దూప దీప కార్యక్రమాలతో పూజలు జరుగుతాయని వివరించారు. మహిమాన్విత శక్తి స్వరూపిణి దర్శనార్థం భక్తులు నిత్యం దర్శించుకుంటున్నారని తెలిపారు. శ్రీదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రులలో భాగంగా మూడవరోజు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారి సన్నిధిలో పురోహితులు చెరుకు రాజేశ్వర శర్మ వేదమంత్రాలతో మాతలచే సామూహిక కుంకుమార్చన పూజలు దేవి నామస్మరణతో ఘనంగా నిర్వహించడం జరిగింది వేడుకలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రులు అమ్మవారి సేవలో తరించడం చాలా ఆనందదాయకంగా ఉందని వచ్చిన భక్తులు, నిర్వాహకులు శ్రీ దుర్గాదేవి సేవా సమితి కమిటీ మరియు సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.



## కుమ్మరిపల్లిలో కన్నుల పండగ తెప్పోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలోని నేతాజీయూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అంగరంగ వైభవంగా తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు అర్చకులు రాంగోపాల్ ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారికి పూజలు నిర్వహించారు.



## యూరియా కష్టాలు తీర్చాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్కు వినతిపత్రం

మిర్యాలగూడ సెప్టెంబర్ 24:-( వార్త మిర్రర్) యూరియా కష్టాలను తీర్చి పంట పొలాలను కాపాడి రైతుల నాదుకోవాలని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామానికి చెందిన రైతాంగం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామానికి దాదాపు 12 వేల యూరియా బస్తాలు అవసరం ఉండగా ఈరోజు వరకు 3,774 బస్తాలు మాత్రమే గ్రామానికి రావడం జరిగిందని దాంతో రైతాంగం ఇతర గ్రామాలు,ఇతర సొసైటీల మీద ఆధారపడి యూరియా తెచ్చుకున్నప్పటికీ ఇప్పటికీ పూర్తిస్థాయిలో రాకపోవడంతో పంటలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. తక్షణమే సమస్యను పరిష్కారం చేయడం కోసం వ్యవసాయ అధికారులతో మాట్లాడి కేవలం తడకమళ్ళ గ్రామమె కాకుండా నియోజకవర్గంలో ఏ గ్రామంలో కొరత ఉందో వ్యవసాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. యూరియా ఖరీఫ్ సీజన్లో సొసైటీలకు వచ్చిన సొసైటీ నుండి రైతులకు యూరియా అందాల్సి ఉన్న ఆ ప్రయత్నం జరగలేదని వారు తెలిపారు. వీటి పైన కూడ విచారణ చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, బావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు జిల్లా నగేష్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## శ్రీ నవ దుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ నవదుర్గ సేవా సమితి మార్కండేయ నగర్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద తర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 4000 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.